ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 20-10-2024 | సంపుటి - 21 | సంచిక -185 | రూ : 4 | పేజీలు: 8

చలో సెక్రటేరియట్ కు పిలుపునిచ్చిన

బండి సంజయ్

భారీగా తరలివచ్చిన గ్రూప్ 1 అభ్యర్థులు

- గ్రూప్ 1 అభ్యర్థులతో బండి సంజయ్
- అశోక్ నగర్ వెళ్లి సంఘీభావం

హైదరాబాద్: గ్రూప్ 1 అభ్యర్థుల ఉద్యమం రోజురోజుకు తీవ్ర రూపం దాలుస్తోంది. తాజాగా వీరికి కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా మద్దతు ఇవ్వడంతో ఉద్యమం తీవ్ర రూపం దాల్చింది. బండి సంజయ్ శనివారం అశోక్ నగర్ లో గ్రూప్ 1 అభ్యర్థులతో భేటీ అయి వారి ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. అనంతరం అక్కడి నుంచే చలో సెక్రటేరియట్ కు పిలుపునిచ్చారు. దీంతో ఒక్కసారిగా గ్రూప్1 అభ్యర్థులు, బీజేపీ కార్యకర్తలతో కలిసి పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చారు. మెయిన్స్ పరీక్షను వెంటనే వాయిదా వేయాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రోడ్డుపైనే బైఠాయించి పరీక్ష రద్దుపై వెంటనే ప్రకటన చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు.

మీ కోసంరోడ్డెక్కుతున్నా..!

తెలంగాణ బ్యూరో: గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళన రోజురోజుకు తీవ్రమవుతున్నది. తాజాగా కేంద్రమంత్రి బండి సంజయ్ గ్రూప్ 1 అభ్యర్థులకు సంఘీభావం తెలిపారు. తాను కేంద్ర మంత్రిని అయినప్పటికీ గ్రూప్ 1 అభ్యర్థుల తరఫున ఆందోళన చేస్తున్నానని చెప్పారు. శనివారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో గ్రూప్ వన్ అభ్యర్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అశోక్ నగర్ లైబ్రరీకి వెళ్లిన బండి సంజయ్ అభ్యర్థులతో మాట్లాడారు. గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మీ పక్షాన బీజేపీ పోరాడుతుందని భరోసా ఇచ్చారు. మీరంతా ప్రశాంతంగా చదువుకోండి... మీకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాడుతుందని హామీ ఇచ్చారు. అందులో భాగంగానే రూల్ ఆఫ్ రిజర్వేషన్ కు వ్యతిరేకంగా 29 జీవోను జారీ చేసిందన్నారు. బండి సంజయ్ తో గ్రూప్ 1 అభ్యర్థులు కలిశారు. అనంతరం అభ్యర్థులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 29 ఉత్వర్వులవల్ల తీవ్రంగా నష్టపోతున్నామని అభ్యర్థులు వాపోయారు.

ప్రతి సెగ్మెంట్ కు ఇందిరమ్మ ఇండ్లు

- 3,500 నుంచి 4,000 గృహాలు మంజూరు చేస్తాం
- గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ బ్యూరో: ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మంత్రి పొంగులేటి కీలక ప్రకటన చేశారు. ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నట్టు ప్రకటించారు. 3,500 నుంచి 4,000 గృహాలు మంజూరు చేస్తామని చెప్పారు. ఈ నెలాఖరులోగా మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రానున్న నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా పేదలకు అందజేస్తామని తెలిపారు.

మూసీ పక్కన మూడేళ్లు ఉండేందుకు సిద్ధమే

- కుర్చీని కాపాడుకునేందుకే.. ఢిల్లీకి మూటలు
- బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో : సీఎం రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకునేందుకు పేదల కడుపు కొట్టి ఢిల్లీకి మూటలు మోస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ పునరుజ్జీవనం పేరుతో చేస్తున్నది బ్యూటిఫికేషన్ కాదని, లూటిఫికేషన్ అని ఆరోపించారు. నాగోల్‌లోని మురుగు శుద్ధి కేంద్రాన్ని (ఎస్టీపీల) మాజీ మంత్రులు, జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆయన పరిశీలించారు. రూ.386 కోట్లతో కేసీఆర్ ప్రభుత్వం 31 ఎస్టీపీలను నిర్మించేందుకు సిద్ధమైందని గుర్తుచేశారు. వారసత్వ సంపదలను కాపాడుతూనే అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందన్నారు. రూ.545 కోట్లతో 15 బ్రిడ్జిలు నిర్మించిన ఘనత కేసీఆర్‌కు దక్కిందన్నారు. మూసీ నిర్వాసితులకు ఇస్తున్న ఇళ్లు కూడా కేసీఆర్ నిర్మించిన రెండు పడక గదులేనని తెలిపారు. ఇటీవల తనను మూసీ పక్కన మూడు నెలలు ఉండాలని రేవంత్ చేసిన సవాల్‌పై స్పందించారు. మూడేళ్ల పాటు ఉండేందుకు సిద్ధమేనన్నారు. దమ్ముంటే మూసీ నదీ లోతు పెంచి, బలమైన కోల్‌కతా లాంటి నగర నిర్మాణం చేయాలని సూచించారు. సరైన డీపీఆర్ లేకుండా ముందుకెళ్లడం మూర్ఖత్వం అవుతుందని హితవు పలికారు.

హైడ్రాకు పెద్దోళ్లే వ్యతిరేకం

- పేద ప్రజలు అనుకూలమే..
- హైడ్రాను అంకుశంలా వాడుతాం
- మీ అంతు తేలుస్తాం..
- దమ్ముంటే బుల్డోజర్లకు అడ్డం పండుకోండి
- తొక్కుకుంటూ ముందుకు పోతది
- రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో: హైడ్రాకు పెద్దోళ్లో వ్యతిరేకం తప్ప పేదలు కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైడ్రాను అంకుశంలా వాడతామని చెప్పారు. కేటీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్ మాత్రమే హైడ్రాకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. హైడ్రా బుల్డోజర్లకు అడ్డం పడతామని.. కేటీఆర్, హరీశ్ రావు అంటున్నారని.. దమ్ముంటే అడ్డం పండుకోవాలని.. వాళ్లను తొక్కుకుంటూ తీసుకుపోతామని చెప్పారు. నాలాలు, చెరువులను ఆక్రమించుకున్న వారే హైడ్రాను చూసి భయపడుతున్నారని ఫైర్ అయ్యారు. చార్మినార్ వద్ద నిర్వహించిన రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 'హైడ్రాను చూపి రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీయాలని కొంతమంది చూస్తున్నారు. అజీజ్‌నగర్‌లో హరీశ్‌రావుకు ఫాంహౌస్ లేదా? గతంలో కాంగ్రెస్ వల్లనే హరీశ్‌రావుకు మంత్రి పదవి వచ్చింది. కేసీఆర్ కుటుంబానికి దోపిడీ చరిత్ర ఉంది. తెలంగాణ ఆర్థిక మూలాలు దెబ్బతీయాలని చూస్తున్నారు ' అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. అనంతరం మాజీ మంత్రి గీతారెడ్డికి సద్భావనా అవార్డును సీఎం ప్రదానం చేశారు. గీతారెడ్డికి ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

గుండు కొట్టించాడు..

- తనముందే తల దువ్వుకున్నాడని కోపంతో ఊగిపోయిన ఎస్సై
- మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ యువకుడు
- విషమంగా నితీష్ పరిస్థితి
- నాగర్‌కర్నూలు జిల్లా లింగాల పోలీస్ స్టేషన్‌లో ఘటన

తెలంగాణ బ్యూరో : నాగర్‌కర్నూలు జిల్లాలో అమానుషం చోటు చేసుకుంది. ఓ కేసు విషయంలో లింగాల పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ముగ్గురు యువకులతో ఓ ఎస్సై దురుసుగా ప్రవర్తించాడు. తన ముందే ఓ యువకుడు తల దువ్వుకున్నాడని కోపంతో ఊగిపోయిన ఎస్సై.. ముగ్గురు యువకులకు గుండు గీయించాడు. దీంతో మనస్తాపానికి గురైన యువకుడు ఆత్మహత్యకు యత్నించాడు. విషయాల్లోకి వెళ్తే.. నాగర్‌కర్నూలు జిల్లా లింగాల వద్ద ఓ పెట్రోల్ బంక్ సిబ్బందితో ముగ్గురు యువకులకు ఇటీవల గొడవ జరిగింది. పెట్రోల్ బంక్ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. గొడవను నచ్చజెప్పాల్సిన పోలీసులు మాత్రం అతిగా ప్రవర్తించారు. ముగ్గురు యువకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించిన ఎస్సై జగన్మోహన్ రెడ్డి వారికి వార్నింగ్ ఇచ్చాడు. ఆ సమయంలో ఓ యువకుడు తల దువ్వుకోవడంతో ఎస్సై సీరియస్ అయ్యాడు. నా ముందే తలదువ్వుకుంటావా అని వారిపై కోపంతో రెచ్చిపోయాడు. వెంటనే ముగ్గురు యువకులకు గుండు గీయించాడు. అందరిముందు గుండు గీయించడంతో ముగ్గురు యువకులు మనోవేదనకు గురయ్యారు. వారిలో నితీశ్ అనే యువకుడు తీవ్ర మనస్తాపం చెంది తన పరువు పోయిందని భావించి ఉరివేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. వెంటనే అతడిని నాగర్‌కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం నితీశ్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. తమ దురుసు ప్రవర్తన కారణంగా ఓ యువకుడు ఆత్మహత్యకు యత్నించినప్పటికీ ఎస్సై మాత్రం తన తీరును మార్చుకోలేదని సమాచారం. మిగతా ఇద్దరు యువకులను ఊరు విడిచి హైదరాబాద్ వెళ్లిపోవాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ఇప్పుడు సంచలనంగా మారింది.

బాంబు బెదిరింపులు

- గడిచిన 24 గంటల్లో మూడు విమానాలకు..
- అప్రమత్తమైన అధికారులు
- ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ జైపుర్‌లో సురక్షితంగా ఎమర్జెన్సీ ల్యాండింగ్

నేషనల్ బ్యూరో: దేశంలో వరుసగా విమానాలకు వస్తున్న బాంబు బెదిరింపులు ప్రయాణికులతో పాటు అధికారులను ఆందోళనకు గురు చేస్తున్నాయి. తాజాగా గడిచిన 24 గంటల్లో మరో మూడు విమానాలకు బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ (IX 196) విమానం 189 మంది ప్రయాణికులతో దుబాయ్ నుంచి జైపుర్‌కు బయలుదేరింది. ఈ క్రమంలో విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. అప్రమత్తమైన అధికారులు వెంటనే విమానాన్ని జైపుర్‌లో సురక్షితంగా ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. మరోవైపు బెంగళూరు నుంచి ముంబయికి వెళ్లేందుకు టేకాఫ్‌కు సిద్ధమైన ఆకాశ ఎయిర్‌లైన్స్ (QP1366) విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన అధికారులు ప్రయాణికులను విమానం నుంచి దింపి క్షుణ్ణంగా పరిశీలించారు. తర్వాత అది నకిలీ బెదిరింపుగా తేలింది. అటు ఢిల్లీ నుంచి లండన్‌కు వెళ్తున్న విస్తారా (UK17) విమానానికి సైతం ఈ తరహా బెదిరింపు వచ్చింది. అప్రమత్తమైన అధికారులు వెంటనే విమానాన్ని జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌కు మళ్లించారు.

మంత్రి హామీతో వాగుపై వంతెన నిర్మాణం జరిగేనా..?

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది పెద్ద వాగు వంతెన నిర్మాణ పనులు. హామీలతోనే మభ్యపెడుతున్నారు కానీ పనులు మాత్రం ప్రారంభించినా దాఖాలాలు లేవు. మరోవైపు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరులో తమ కృషే ఉందంటూ పేరు కోసం పాకులాడుతున్న నాయకులు. అలవికానీ హామీలకు.. పేరుగొప్ప ఊరు దిబ్బ అనే నాయకుల ఆడంబరాల మధ్య గ్రామస్థులు నలిగిపోతున్నారు. పనుల నిమిత్తం పొలాలకు, ఈత వనాలకు వెళ్లే రైతులు, గీత కార్మికులు వర్షకాలంలో ఈ వాగు దాటలేక 20 కిలోమీటర్లు దూరం వెళ్లి రావాల్సి వస్తుంది. ఇప్పటికైనా మంత్రి కేటాయించిన నిధులతో వంతెన నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్థులు సంబంధిత నాయకులు, అధికారులను కోరుతున్నారు.

- తమ కృషి వల్లేనంటూ ఎమ్మెల్యే, జువ్వాడిల ప్రకటనలు
- వర్షకాలంలో వాగు దాటలేక గ్రామస్థుల ఇబ్బందులు
- రైతులు పొలాలకు, గీతకార్మికులు ఈత వనాలకు వెళ్లాలంటే
- 20 కిలోమీటర్లు దూరం వెళ్లాల్సిందే..

మెట్ పల్లి రూరల్: మెట్ పల్లి మండలం కొండ్రికర్ల, కోనరావుపేట గ్రామాల మధ్య పెద్ద వాగు నిర్మాణం మాత్రం ముందుకు సాగడం లేదు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు సీతక్క కోరుట్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల మధ్య బ్రిడ్జిల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ జీవో నెంబర్ 606 విడుదల చేశారు. ఇందుకు తమదంటే తమ కృషి ఉందని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు కృష్ణరావులు ఎవరికీ వారే ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు. ప్రస్తుతం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.4 కోట్ల నిధులు మంజూరు చేసినప్పటికీ గ్రామస్థుల్లో మాత్రం పనులు సాగుతాయనే విశ్వాసం లేదు. ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గత భారసా ప్రభుత్వం హయాంలో రూ.14.30 కోట్లతో నియోజకవర్గంలోని పలు బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరైన విషయాన్ని మంత్రి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లి నిధులు మంజూరైనట్లు ప్రకటించారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జి జువ్వాడి సోదరులు ఎమ్మెల్యే ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల మంజూరుకు తమ నాయకుడు జువ్వాడి నర్సింగరావు కృషి ఉందన్నారు. అదేవిధంగా ప్రస్తుత ఎమ్మెల్యే తండ్రి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు స్వలాభలా కోసమే పని చేశారని ఆరోపించారు. కొండ్రికర్ల పెద్ద వాగు పై బ్రిడ్జి నిర్మాణం కొరకు బాండ్ పేపర్ రాసి ఇచ్చి మాట తప్పరనే విషయాన్ని గుర్తు చేశారు. మాజీ ఎంపీపీ మారుసాయి రెడ్డి ని ఎంపీటీసీగా గెలిపిస్తే బ్రిడ్జి నిర్మాణం చేపడతానని బాండ్ పేపర్ రాసి ఇచ్చి ఐదేళ్లు కాలక్షేపం చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు తమ వల్లే జరిగిందని చెప్పుకోవడం హేయమైన చర్యగా కాంగ్రెస్ శ్రేణులు ఖండించాయి.

త్వరితగతిన పనులు చేపట్టాలి

ప్రజా ప్రతినిధులు మారినప్పటికీ తమ సమస్యకు పరిష్కారం చూపిన నాయకులు లేరని మెట్ పల్లి మండలం కొండ్రికర్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొండ్రికర్ల, కోనరావుపేట గ్రామాల మధ్య పెద్ద వాగు మధ్య బ్రిడ్జి లేకపోవడంతో రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వాగు అవతలి వైపు పంట పొలాలు, గీత కార్మికుల వనం ఉండడంతో వర్ష కాలంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రైతులు, గీత కార్మికులు రోజువారీగా తమ పనుల నిమిత్తం వెళ్లేందుకు 20 కిలోమీటర్లు దూరమవుతుందని పేర్కొన్నారు. దీంతో దశాబ్దాలుగా ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. ఈ రెండు గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మిస్తే వేములవాడ, కోరుట్ల వెళ్లేందుకు మార్గం ఏర్పడి దూరం తగ్గుతుందని అంటున్నారు. ప్రస్తుత మంత్రి సీతక్క హామీ మేరకు అధికారులు స్పందించి తక్షణమే పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కొండ్రికర్ల పెద్ద వాగుగత ఎమ్మెల్యే రాసి ఇచ్చిన బాండ్ పేపర్ కు గతంలో పిండ ప్రధానం చేసిన గ్రామస్థులుమంత్రి విడుదల చేసిన ఆర్డర్ కాపీ

లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో భక్తుల రద్దీ



ధర్మపురి టౌన్: భరణి నక్షత్రం సందర్భంగా పట్టణంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు, హారతి మంత్రపుష్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ సూపరింటెండెంట్ కిరణ్ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ , పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, అర్చకులు నేరెళ్ల వంశీకృష్ణ , వొద్దిపర్తి కళ్యాణ్ అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, సంపత్ కుమార్, రాజగోపాల్, అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు

- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం



ధర్మపురి రూరల్:

ధర్మపురి మండలం, తీగలదర్మరం గ్రామంలోని విద్యుత్ దీపాలు మధ్యాహ్నం 12 గంటలు దాటిన కూడా వెలుగుతున్నాయి. 24 గంటలు విద్యుత్ దీపాలు వెలగడంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ప్రస్పుటంగా కన్పిస్తోందన్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు పట్టించుకుని రాత్రి వేళలోనే వెలిగేలా చర్యలు తీసుకోవాలని శనివారం ఒక ప్రకటనలో కోరారు.

టీఆర్ నగర్ మాజీ సర్పంచ్ మృతి

జగిత్యాల రూరల్: కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ జగిత్యాల మండలం, తారక రామా నగర్ అర్బన్ కాలనీకి చెందిన మాజీ సర్పంచ్ కొండ శ్రీనివాస్ (50) శనివారం మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్ ను హైదరాబాద్ కు తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. శ్రీనివాస్ సర్పంచ్ పదవి కాలం అనంతరం ఆయన భార్య శారద రెండు పర్యాయాలు టీఆర్ నగర్ కు సర్పంచ్ గా పని చేశారు. జగిత్యాల పట్టణం ద్వారకా నగర్ కు చెందిన కొండ శ్రీనివాస్ ఏబీవీపీలో చురుకైన విద్యార్థి గా పనిచేశారు. ఆయన ఆకస్మిక మరణ వార్త తెలుసుకున్న పూర్వ ఎబీవీపీ విద్యార్థులు, సన్నిహితులు, పెద్ద ఎత్తున టీఆర్ నగర్ కు తరలివచ్చి ఆయన పార్థివ దేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి

ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్

నర్సంపేట: పెండింగ్ లో ఉన్న రూ.7,500కోట్ల స్కాలర్షిప్ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో విద్యార్థులు భిక్షాటన చేస్తూ శనివారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడేళ్ల నుంచి ప్రభుత్వాలు ఎలాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుండా కాలయాపన చేసి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం దగ్గర నిధులు లేకుంటే మేము భిక్షాటన చేసి నిధులు సమకూర్చుతామని అన్నారు. నిధులు ఇవ్వకపోవడంతో ప్రైవేట్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు పై చదువుల కోసం సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందుకు గురిచేస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేయాలని కోరారు. లేదంటే ఉద్యమాలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాకం రాకేష్, ఎస్ ఎఫ్ డీ జిల్లా కన్వీనర్ తిప్పారపు గణేష్, కార్యకర్తలు అఖిల్, శ్రీనివాస్, చరణ్, సిద్ధు విద్యార్థులు పాల్గొన్నారు.

పదోన్నతి విధుల నిబద్ధతకు చిహ్నం

- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్

(రామగుండం) పెద్దపల్లి: పదోన్నతి విధుల నిబద్ధతకు చిహ్నమని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఆరుగురికి ఏఎస్ఐగా పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ శనివారం వారిని అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.... పోలీస్ శాఖలో పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ఏఆర్ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్ లు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణతో ఉపాధి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఆదునాతన సాంకేతి కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన
- ఐటిఐ భవనం రిన్నోవేషన్ పనులకు ప్రతిపాదనలు అందించాలి
- పెద్దపల్లి ఐటిఐ కేంద్రాన్ని టీ వర్క్స్ సీఈఓ తో కలిసి పరిశీలించిన కలెక్టర్

పెద్దపల్లి: జిల్లాలోని నిరుద్యోగ యువత యువకులకు నైపుణ్య శిక్షణతో ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తుందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ తో కలిసి పెద్దపల్లి ఐటిఐ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకు ముందు సమీకృత కలెక్టరేట్ లో ఏటీసీ కేంద్రాలకు టీ వర్క్స్ అందించే సహకారం, ఏటీసీ కోర్సుల ద్వారా మార్కెట్ లో యువతకు అందే ఉపాధి అవకాశాల వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ అందించారు. పెద్దపల్లి ఐటీఐ పరిశీలనలో ఏటీసీ కేంద్రాల్లో ఎన్ని సీట్లు ఇప్పటివరకు భర్తీ చేశారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం మొదటి దశలోనే 2 ఏటీసీ కేంద్రాలను మంజూరు చేసిందని, ఇందులో ఆరు కోర్సులకు పదో తరగతి ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 30 లోపు అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏటీసీ కోర్సుల ద్వారా యువతకు అందే నైపుణ్యంతో మార్కెట్లో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఏటీసీ కేంద్రాల్లో వివిధ కోర్సులకు సంబంధించి వచ్చిన సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఐటిఐ రెగ్యులర్ కోర్సుల విద్యార్థుల హాజరు వివరాలను ఆయన ఆరా తీశారు. ఐటిఐ భవనం రిన్నోవేషన్ పనులకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తరగతి గదులలో లీకేజీలు ఉంటే వెంటనే వాటి నివారణకు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఐటిఐ. ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, అధికారులు ఉన్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలి
- పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపు

నర్సంపేట: రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమాలు చేపట్టా లని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. రైతు భరోసా కింద ఎకరాకు రెండు పంటలకు 15,000 ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఆరుసార్లు ప్రకటన చేసి, దసరాకు కూడా రైతు భరోసా ఇస్తామని చెప్పి ఇవ్వలేదని పేర్కొన్నారు. నేడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఖరీఫ్ కు రైతు భరోసా ఇవ్వలేమని చెప్పడం తెలంగాణ రైతులను మోసం చేయడమేనని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 14 సార్లు రైతులకు రైతుబంధు డబ్బులను ఖాతాలో జమ చేశారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పంట కాలం ప్రారంభంలోనే రైతులకు పెట్టుబడి సహాయం కింద ప్రతి ఏడాది రైతుబంధుతో కేసీఆర్ రైతులను ఆదుకున్నారని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వడం లేదు, రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయలేదన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో, అబద్దాల హామీలతో రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, గెలిచిన ప్రజాప్రతినిధులను రైతులు నిలదీయాలన్నారు. రైతు భరోసాతో రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వపై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రైతులకు, నియోజకవర్గ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ముస్లింల భారీ ర్యాలీ విజయవంతం

జుక్కల్: మహ్మద్ ప్రవక్త పై యతి నర్సింగానంద్ వ్యాఖ్యలకు నిరసనగా కామారెడ్డి జిల్లా, జుక్కల్ నియోజకవర్గం, బిచ్కుంద మండలం కేంద్రంలో ముస్లింలు శనివారం ఉదయం శాంతియుతంగా భారీ ర్యాలీ నిర్వహించారు. మస్జిదే ఆబేదీన్ నుండి ర్యాలీ ప్రారంభించి ఎమ్మార్వో కార్యాలయంలో అనంతరం పోలీసు స్టేషన్ లో నర్సింగానంద్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ అన్ని మతాల వారు సమానంగా మన దేశంలో జీవిస్తూ లౌకిక దేశంలో అన్నదమ్ములా కలిసి ఉంటున్నామని, ఏ మతాన్ని కించ పరిచే విధంగా మాట్లాడటం సరికాదన్నారు. ముస్లిం మనోభావాలను దెబ్బ తీసే విధంగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యతి నర్సింగానంద్ వ్యాఖ్యలపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు స్పందించాలన్నారు. అతనిపై వెంటనే కేసులు నమోదు చేసి, ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ చేయకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి, గ్రామాల నుంచి తరలివచ్చిన ముస్లీం యువకులు నిరసన ర్యాలీలో పాల్గొన్నారు.

దేవాలయాలపై ఇస్లామిక్ ఉగ్రవాదుల దాడులను వెంటనే అరికట్టాలి

యాదాద్రి భువనగిరి జిల్లా, (ప్రజాస్ఫూర్తి) : తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాలపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర సహ కార్యదర్శి తోట భానుప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హిందు దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా శనివారం వి హెచ్ పి, భజరంగ్ దళ్ నేతలు స్థానిక వినాయక చౌరస్తాలో ధర్నా కార్యక్రమం చేపట్టారు రాష్ట్రవ్యాప్తంగా హిందూ మందిరాలపై దాడులకు దిగుతున్న దుండగులను కఠినంగా శిక్షించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ తెలంగాణ సహ కార్యదర్శి తోట భానుప్రసాద్ మాట్లాడుతూ ఇస్లామిక్ తీవ్ర వాదాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో వరుసగా దేవాలయాలపై దాడులు జరుగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ కనీసం స్పందించకపోవడం హిందూ వ్యతిరేక శక్తులను ప్రోత్సహించడమేనని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు కక్కుర్తి పడి హిందూ దేవాలయాలు ధ్వంసం అవుతున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు. స్వయంగా ముఖ్యమంత్రి వద్దే హోంశాఖ కూడా ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలుగుతున్న కూడా పట్టించుకోకపోవడం చేతకానితనం అన్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ మందిరానికి ఆనుకొని ఉన్న మసీదు టెర్రరిస్టులకు అడ్డంగా మారిందన్నారు. బజరంగ్ దళ్ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ కోకల సందీప్ మాట్లాడుతూ విదేశాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా వచ్చి భాగ్యనగర్ లో అనేకమంది ఉగ్రవాదులు తిష్ట వేస్తున్న కూడా ఇక్కడి నిఘ వ్యవస్థ పట్టించుకోకపోవడం అత్యంత దారుణం అన్నారు.మానసిక ఉల్లాసానికి సంబంధించిన శిక్షణ పేరుతో ఉగ్రవాదపు శిక్షణ కొనసాగిస్తున్న కూడా ఇప్పటివరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత హేయమన్నారు.ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న మునావర్ జామ అనే టెర్రరిస్టును పట్టుకోవడంలో పోలీస్ యంత్రాంగం ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. మునవర్ చామ శిక్షణ కేంద్రంలో ఇప్పటివరకు శిక్షణ పొందిన వందల మంది విద్యార్థుల జాడలేదని.. వారంతా ఉగ్రవాద శిక్షణ పొంది శాంతి భద్రతలను విఘాతం కలిగించే పనిలో నిమగ్నమై ఉన్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో దేవాలయలే లక్ష్యంగా హిందుత్వం పై దాడి జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలోని మసీదులలో తనిఖీలు నిర్వహించాలని, ఉగ్రవాదుల జాడ తెలుసుకొని కఠినంగా చర్యలు తీసుకోవాలని భువనగిరి పట్టణంలో గతంలో జరిగిన ఉప్పలమ్మ గుడి దాడి కేసులో ఇప్పటివరకు ఎవరిని అరెస్టు చేయలేదు అదేవిధంగా స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో గోవు హత్య కేసులో కూడా ఎటువంటి అరెస్టు జరగలేదు పాత నగరం లో ఇప్పటికే దాదాపు పలు దేవాలయాలు మాయమయ్యాయని, మిగిలిన దేవాలయాలను టార్గెట్ చేసుకొని రోజుకు రోజు యదేచ్ఛగా దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని దేవాలయాలకు రక్షణ కల్పించాలని, ఈ విషయంలో దేవాదాయ శాఖ ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవాదాయ ఆస్తులు, దేవుడి హుండీ పైనే కన్ను వేసిన రాష్ట్రప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఇస్లామిక్ టెర్రరిస్టు భావజాలం గల వ్యక్తులను పసిగట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కి వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని మెమొరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కోశాధికారి చామ రవీందర్ సహకార్యదర్శి బురుగు సంతోష్ రెడ్డి పసుపు నూరి మనోహర్ సామాజిక సమరసత ప్రముక్ కేమోజు మల్లికార్జున్ పట్టణ కార్యదర్శి సాల్వేరు ప్రచార ప్రముఖ బింగి భరత్ వల్లబోజు సతీష్ బజరంగ్దళ్ జిల్లా కన్వీనర్ మేకల భాను కో కన్వీనర్ మార్కర్ శ్రవణ్ కుమార్ పట్టణ కన్వీనర్ నమిల నవీన్ కో కన్వీనర్ జడల అక్షయ్, గోరక్ష పొన్నాల వినయ్, అవినాష్ , మయూర్, శివ శంకర్, శివ రెడ్డబోయిన బాలరాజు, శ్రీనివాస చారి, పబ్బోజు శ్రీధర్ , రాజపేట కన్వీనర్ సత్తు నాని పవన్, బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, కౌన్సిలర్లు నరసింహ చారి,. ఉదయగిరి విజయ్, నర్ల నర్సింగరావు , చందం మహేందర్, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం, సహదేవ్, చీర్క సురేష్ రెడ్డి , నల్ల మచ్చ శేఖర్ కృష్ణ చారి, రావుల సంతోష్, నాగు నరేష్ ,తదితరులు పాల్గొన్నారు

పదోన్నతి పొందిన బండ సోమయ్య

ఏఎస్ఐ నుండి ఎస్ఐగా

ప్రజాస్ఫూర్తి, గుండాల :గతంలో ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేసిన గుండాల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన బండ సోమయ్య ఏఎస్ఐ గా పదవీ బాధ్యతలు స్వీకరించి ఎస్సై పదోన్నతి పొందారు. వారికి మిత్రులు శ్రేయోభిలాషులు సన్మాన కార్యక్రమం నిర్వహించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది ఎంఏ రహీం పాల్గొని మాట్లాడుతూ తోటి మిత్రునికి ప్రమోషన్ రావడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని అన్నారు. తోటి మిత్రులు టీచర్ కేమిడి సోమయ్య, కంట్రోలర్ మేకల పుల్లయ్య, కొప్పరి మల్లారెడ్డి, కప్పరి యాదిరెడ్డి, చిలుకూరి మోహన్, పాలడుగు కిష్టయ్య, మారోజు సోమలింగా చారి, బత్తిని సోమయ్య, చిలుకూరు చక్రపాణి,కేమిడి శ్రీనివాస్, వనమోజు శ్రీధర్, బత్తిని వెంకన్న, బొడిగి రవి. తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్,

యాదాద్రి భువనగిరి , (ప్రజాస్ఫూర్తి) : మండల పరిధిలోని అనాజీపురం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ మాట్లాడారు రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోల్లు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం నాగిరెడ్డి , మాజీ సర్పంచ్ మల్లేష్ , మాజీ ఎంపిటిసి శ్రీనివాస్,మహిళా సంఘం అధ్యక్షురాలు లావణ్య, ఏపీఎం ఆంజనేయులు, సీసీ నర్సింగరావు, సునీల్ రెడ్డి, అనిత, వనజ,రేణుకా,రాణి, వీరమని, రైతులు మహిళ సంఘం సభ్యులు ప్రజలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 1 పరీక్షలకు హజర కానున్న విద్యార్థులకు వైయస్ఆర్ ట్రస్ట్ వసతి

ఘట్ కేసర్, (ప్రజా స్ఫూర్తి) : ఈ నెల 21 నుండి ఘట్ కేసర్ మండలంలో జరిగే గ్రూప్ 1 పరీక్షలకు హజరు కానున్న అభ్యర్థులకు వైయస్ఆర్ ట్రస్టు ద్వారా వసతి కల్పించనున్నట్లు మాజీ ఎంపీపీ, వైయస్ఆర్ ట్రస్టు చైర్మన్ ఏనుగు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఘట్ కేసర్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఆయన మాట్లాడుతు ఈ నెల 21, నుండి గ్రూప్ 1 మేయిన్స్ పరిక్షలు జరుగనున్నాయని, అభ్యర్థులకు రెండు పూటల పరిక్షలు ఉన్నందున కనీస భోజన వసతిని కల్పించటంతో ప్రభుత్వం విఫలం అయిందన్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వారు పరిక్షలు సజావుగా రాసేందుకు వీలుగా తమ ట్రస్టు ద్వారా వసతి తో పాటు భోజన సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గ్రూప్ 1 మేయిన్స్ పరిక్షలకు హజరు అయ్యే అభ్యర్థులు ఈ | అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. వివరాలకు ఏనుగు సుదర్శన్ రెడ్డి (9849441789), అనిల్,(6301262064), వెంకట్,(99857 68758), కావేరి (9949316679), మచ్చేందర్ (96526 77525), రాజశేఖర్(9989891899) లను సంప్రదించాలని కోరారు.

సక్రమ వెంచర్ల కంటే అక్రమాలే ఎక్కువ

- **మోసం చేసి అమాయకుల నుండి డబ్బులు దండుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు**
- **కోట్ల రూపాయలు నష్టపోయిన అమాయక ప్రజలు**

రాజాపేట , (ప్రజాస్ఫూర్తి) : రాజాపేట మండలంలో సక్రమ వెంచర్ల కంటే అక్రమ వ్యంచర్లే ఎక్కువగా ఉన్నాయి. దీంతో బ్రోకర్లు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కోట్లు గడించారు. అమాయక పేద ప్రజలు కోట్ల రూపాయల్లో నష్ట పోయారు. రాజపేట మండలంలో గత కొంత కాలం నుండి రియల్ మాఫియా పేదవాడి సొంతింటి కలను అడ్డుపెట్టుకొని కోట్లు గడించారు. రెవెన్యూ అధికారుల, గ్రామపంచాయతీ కార్యదర్శుల అండదండలతో ఈ అక్రమ దందా సులువైపోయింది. గత ప్రభుత్వ హయాంలో, యాదగిరిగుట్ట అభివృద్ధి ఎకరంలో భాగంగా జాతీయ రహదారికి దగ్గరలో ఉన్న, యాదగిరిగుట్టకు చెంతన ఉండడంతో రియల్ ఎస్టేట్ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లింది. దీంతో సుమారు 1500 ఎకరాలలో 55 వెంచర్లు వెలిశాయి. ఇందులో వేళ్ళ మీద లెక్కపెట్టే విధంగా హాలో కేవలం 10లోపు వెంచర్లు మాత్రమే పూర్తి నిబంధనలతో ఉండగా మిగతా వెంచర్లన్నీ అటు ప్రభుత్వాన్ని ఇటు అమాయక ప్రజలను మోసం చేసే విధంగా నడుస్తున్నాయి. కొందరి అధికారుల నిర్లక్ష్యం, లంచగొండితనం కారణంగా అధిక సంఖ్యలో అక్రమ వెంచర్లు వెలిసాయి. కల్వపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో ని వెంచర్నిర్మానం చెరువు శిఖం భూమిలో జరిగినట్టు గతంలో ఫిర్యాదులు కూడా వచ్చాయి. ఇలా అడ్డగోలు వెంచర్ల నిర్మాణాలపై ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసి పూర్తిస్థాయి విచారణ జరిపి పేద ప్రజలకు న్యాయం చేసి, దోషులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలిస్తాం

మంత్రి కోమటిరెడ్డికి కృతజ్ఞతలు

హైదరాబాద్ , (ప్రజాస్ఫూర్తి) : నల్గొండ జర్నలిస్టులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇళ్ళ స్థలాలిచ్చేందుకు కలెక్టర్ నారాయణరెడ్డికి అదేశాలివ్వడం పట్ల తెలంగాణ స్మాల్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం సెక్రటేరియట్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్, కోశాధికారి ఆజం ఖాన్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దాస్ మాతంగి, బొమ్మపాల వెంకటయ్యలు కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికి .. చిన్న పత్రికల ఎడిటర్లకు సైతం ఇళ్ళ స్థలాలు ఇస్తామన్నారు. జర్నలిస్టులు సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. మూసీ పునర్జీవనానికి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తుందని, అందుకు అన్ని వర్గాలు సహకరించాలని కోరారు. మూసీ కంపుతో నల్గొండ,రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వివిధ రకాల జబ్బులకు గురవుతున్నారన్నారు. అలాంటి పరిస్థితుల్లో సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టితో ఆయా వర్గాలకు మేలు చేసేందుకు ముందుకు వెళ్తుండగా బిఆర్ఎస్ అడ్డు తగలడం సహేతుకం కాదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే మూసీ పునర్జీవన ప్రక్రియలో తాము సైతం భాగస్వామ్య లవుతామని చిన్న పత్రికల సంఘం ప్రతినిధులు మంత్రి దృష్టికి తెచ్చారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధపాలన

- **వైద్యంపై కనీస దృష్టి పెట్టని ప్రభుత్వం**
- **ఇబ్బందులు పడుతున్న రోగులు**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధపాలన కొనసాగుతుందని బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ అన్నారు. ముస్తాబాద్ మండలం (పోతుగల్) ప్రభుత్వ ధవాఖానను బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు సందర్శించారు. ఆసుపత్రి పరిసరాలను వారు పరిశీలించారు. రోగుల నుంచి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీలో ఉన్న మందుల వివరాలు ఫార్మసిస్ట్‌ను అడిగి తెలుసుకున్నారు. కనీసం బిపి, షుగర్, దగ్గు టానీకు, ఆయింట్మెంట్లు కూడా లేని దయనీయ తమ దృష్టికి వచ్చిందని మండల వైద్యాధికారిణి డాక్టర్ గీతాంజలి కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ముగ్గురు స్టాఫ్ నర్సులు ఉండాల్సిన ఈ ఆసుపత్రిలో ఒక్క స్టాఫ్ నర్సు ఉండటమెంటని ప్రశ్నించారు. గత మార్చి నుండి ఒక్క ప్రసవం కూడా దవాఖానలో జరగకపోవడం ఇది పేదల పట్ల ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని అనన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం పేదలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దవాఖానలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచారని, వృద్ధులకు ఇబ్బంది లేకుండా అన్ని మందులను అందించారని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. రక్తహీనతకు గురికావద్దని ఐరన్ మాత్రలు, న్యూట్రిషన్ కిట్లు, పౌష్టికాహారం అందించారని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతిలు జరిగేలా చర్యలు తీసుకున్నారని, ప్రసూతి తర్వాత తల్లి బిడ్డను క్షేమంగా ప్రభుత్వ వాహనంలో ఇంటికి చేర్చి అమ్మాయి పుడితే 13వేలు, అబ్బాయి పుడితే 12వేలు అందించి పేదవారికి అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది కేవలం ముస్తాబాద్ మండలంలోనే కాదని, రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందని, ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ దవాఖానలపై దృష్టి పెట్టకుంటే రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధమవుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆది శేఖర్, కిట్టు, బాధవేణి మహేష్, యండి.జహంగీర్, నరేంద్రచారి, బండ గణేష్, ఈస ప్రశాంత్, బండారి అనిల్ తదితరులున్నారు.

మహాత్మా గాంధీ నూతన వైస్ ఛాన్సులర్ ని కలిసిన ప్రవేట్ కళాశాలల యాజమాన్యం..

ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : నూతన బాధ్యతలు స్వీకరించినటువంటి మహాత్మా గాంధీ యూనివర్శిటి వైస్ చాన్సిలర్ (ప్రో) ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ని ఎంజీయు యు జీ , పీజి 1 ప్రవేట్ కళాశాలల యాజమాన్యం, ప్రవేట్ కళాశాలల అధ్యక్షుడు మారం నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యంజి యూనివర్శిటి ప్రవేట్ కళాశాలల అధ్యక్షుడు మారం నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలల యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వైస్ చాన్సిలర్ ని కోరారు. ఈ కారక్రమంలో ప్రవేట్ కళాశాలల రాష్ట్ర అధ్యక్షుడు డా॥ 3. సూర్యనారాయణరెడ్డి, అధ్యక్షలు గింజల రమణా రెడ్డి, యూనివర్శిటి కార్యవర్గ సభ్యులు డా, పి. భాసుర్ రావు, ప్రవీణ్ కుమార్, అంగయ్య గౌడ్, రాం మోహన్ ఆదిత్య సామ్యాట్ , సభ్యంగౌడ్, జానయ్య గౌడ్, యాదగిరి. నర్సింహారెడ్డి, శంకర్ , కళాశాలల యాజమాన్యాలు కలిశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏపిఎం శోభారాణి

ప్రజాస్ఫూర్తి, నాగారం: నాగారం మండలంలోని నాగారం గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం మండల మహిళా సమాఖ్య అధికారి శోభారాణి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి నిర్వాహకులు ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. అలాగే రైతులు ప్యాడి క్లీనర్ల ద్వారా ధాన్యాన్ని తాలు లేకుండా పట్టి మై చర్ వచ్చే విధంగా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిసి రామయ్య, ఐకెపి నిర్వాహకులు వి బి కే సైదమ్మ , వెంకటమ్మ , విజయ, ధనమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గౌడ్ అన్నల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

*** ఖమ్మం పార్లమెంటు రామ సహాయం రఘురాం రెడ్డి**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: గౌడ్ అన్నల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఖమ్మం పార్లమెంటు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం ఇల్లందు క్రాస్ రోడ్ లోగల సింగరేణి గెస్ట్ హౌస్ లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గౌడ్ అన్నలకు రక్షణ కవచాలను ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి , పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్,అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆది నారాయణ , భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ గీత కార్మికుల రక్షణకు ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాల కిట్లు గౌడ్ లకు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. గౌడ్ అన్నలు తమ వృత్తిలో భాగంగా తాటి చెట్లు

ఎక్కుతున్న క్రమంలో ఆకస్మికంగా జరిగే ప్రమాదాల వలన చాలామంది మరణానికి, శాశ్వత అంగవైకల్యానికి గురి అవుతున్న క్రమంలో వాటిని అరికట్టడానికి ప్రభుత్వం గౌడ్ అన్నల భద్రత కోసం ప్రత్యేక దృష్టి సాధించి వారికోసం ప్రత్యేకంగా ఒక కిట్ తయారు చేయించి దానిని గౌడ్ అన్నల కులదైవం అయినటువంటి కాటమయ్య పేరు పెట్టి కాటమయ్య రక్షగా ఒక పథకం ద్వారా అందరికీ ఆ కిట్లను అందజేస్తుందన్నారు. దీనిలో భాగంగా గీత కార్మికులకు దశలవారుగా శిక్షణ ఇచ్చి, అందరికీ అందే విధంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ రక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్లపైకి వెళ్లినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని, వీటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కల్లుగీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్లపైకి ఎక్కే గీత కార్మికులందరినీ గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని తెలిపారు. కాటమయ్య రక్షక కవచం కిట్లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా లేదా చూడాలని, ఈ కిట్ల వినియోగం వల్ల కలిగే లాభాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో గీత కార్మికుల రక్షణ కోసం కాటమయ్య రక్షణ కవచాలు కంపెనీ కార్యక్రమం చేపట్టడంచాలా సంతోషం కరమని అన్నారు.జిల్లా లోని రెండు పార్లమెంట్ నియోజకవర్గాలా ఖమ్మం, భద్రాచలం పరిధిలో ఈరోజు 83 మందికి కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ చేపడుతున్నామన్నారు. గీత కార్మికులకు రక్షణ కోసంకోసం ప్రభుత్వం 12,000 ఖర్చు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఇందిర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పరచాలని ఎమ్మెల్యేకు వినతి

తలకొండపల్లి, ప్రజాస్ఫూర్తి : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు నిధులు కేటాయించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. చంద్రదాన గ్రామ హైస్కూలు మరి ప్రైమరీ స్కూళ్లకు టాయిలెట్ల నిర్మాణ కోసం. పాఠశాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు ఏన్నెడ్ల రాజేందర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బి. రవీందర్ రెడ్డి. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

తాళ్ల సురేష్ గౌడ్ ను పరామర్శించిన మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి, ప్రజాస్ఫూర్తి : కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల సురేష్ గౌడ్ ప్రమాదవశాత్తు బైక్ పై నుండి ప్రమాదానికి గురి అయిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న హైదరాబాద్ లోని బృంగి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తాళ్ళ సురేష్ గౌడ్ ను పరామర్శించి అధైర్య పడవద్దని, అన్ని రకాలుగా అండగా ఉంటానని చెప్పి హాస్పటల్ యాజమాన్యంలో మాట్లాడి మనో ధైర్యంనీ ఇవ్వడం జరిగింది. వెంకటేష్ అన్న వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనుక సత్యనారాయణ, తాళ్ల వెంకటయ్య, దారమోని గణేష్, ఖాజా ,బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

తలకొండపల్లి, ప్రజాస్ఫూర్తి : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ వాసి ఎండి షకీల్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీ ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్. శ్రీనివాస్ యాదవ్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ. సిఎల్.శ్రీనివాస్ యాదవ్ 3,000 ఉప్పల వెంకటేష్ 3000 ల చొప్పున 6,000 ఆరువేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జడ్పీ కో ఆప్షన్ మాజీ సభ్యుడు మూజీ బూర్ రహేమాన్, గోవర్ధన్ గౌడ్,దస్తగిరి,అభిలాష్ గౌడ్, పరంధాములు, యాదయ్య, రవి, సాయి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల భవన నిర్మాణానికి రూ.50,000 ఆర్థిక సాయం

తిరుమలగిరి, ప్రజాస్ఫూర్తి : తిరుమలగిరి మండల కేంద్రంలో విశ్రాంతి ఉద్యోగుల భవన నిర్మాణానికి తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సంకేపల్లి సుధీర్ రెడ్డి రూ.50 వేలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలు తీర్చడానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల నాయకులు సుధీర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు మందడి పద్మా రెడ్డి, కాకి వెంకటరెడ్డి, బన్వరి నరసయ్య, దామోదర చారి, మల్లయ్య, సుదర్శన్ రావు, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్యం అందరికీ లభించాలనే రాందేవ్ రావు హాస్పటల్ ను స్థాపించాం

*** హానరరీ సెక్రటరీ జె మీరా రావు**

కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : నాణ్యమైన వైద్యం అనేది అందరికీ అందుబాటు ధరలలో లభించాలి అనే ఉద్దేశంతోనే రాందేవ్ రావు హాస్పటల్ ను స్థాపించారని హానరరీ సెక్రటరీ జె మీరా రావు అన్నారు. శనివారం కూకట్ పల్లి రాందేవ్ రావు హాస్పిటల్ లో రిక్షా పుల్లర్స్ కాలనీ జెడ్పిహెచ్ఎస్ స్కూల్ జగద్గిరిగుట్ట విద్యార్థులకు నేషన్స్ బెనిఫిట్స్ సాఫ్ట్వేర్ కంపెనీ సి ఎస్ ఆర్ యాక్టివిటీ కింద 9 నుంచి 15 సంవత్సరముల లోపు 80 మంది విద్యార్థినులకు హెచ్. పి. వి .వ్యాక్సిన్ 2 డోసులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి హానరరీ సెక్రటరీ జె మీరా రావు , అపర్ణ రావు , నేషన్స్ బెనిఫిట్స్ హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ వైస్ ప్రెసిడెంట్ జె విజయశ్రీ ఎస్ పత్తికొండ, ఆబ్స్ట్రిక్స్ అండ్ గైనకాలజీ హెచ్ .ఓ. డి డాక్టర్ కె .ఛాయాదేవి , పీడియాట్రిక్స్ హెచ్. ఓ. డి డాక్టర్. భవానీ దివ్య , లక్ష్మీ కమలాకర్, ఆర్పీ స్కూల్ హెడ్మాస్టర్ కిషన్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీరా రావు మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల వారికి సేవలను అందించడంలో రాందేవ్ రావు హాస్పిటల్ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. నాణ్యమైన వైద్యం అనేది అందరికీ అందుబాటు ధరలలో లభించాలి అనే ఉద్దేశంతోనే మా అత్తగారైన రాణి కుముదిని దేవి రాందేవ్ రావు హాస్పటల్ ను స్థాపించారన్నారు. ఈ కార్యక్రమానికి ఫైనాన్షియల్ గా సహకరించినటువంటి నేషన్స్ బెనిఫిట్స్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ పత్తికొండ కి , వారి టీం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ ఛాయాదేవి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సమాజంలోకి మరింత విస్తృతంగా తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని తెలిపారు. కార్పొరేట్ కంపెనీస్ లో సి. ఎస్. ఆర్. యాక్టివిటీ కింద ఈ కార్యక్రమానికి

మరింతమంది సహాయ సహకారాలు అందించాలని కోరారు. డాక్టర్ భవానీ దివ్య మాట్లాడుతూ వ్యాధి వచ్చిన తర్వాత కంటే ముందుగానే ట్రీట్మెంట్ తీసుకోవడం మంచిదని తెలిపారు. ఈ సర్వైకల్ క్యాన్సర్ నీ వాక్సినేషన్ ద్వారా ముందుగానే నివారించవచ్చని తెలిపారు .ఈ కార్యక్రమానికి స్పాన్సర్ చేసిన నేషన్స్ బెనిఫిట్స్ సంస్థకి అభినందనలు తెలియజేశారు. జె విజయశ్రీ ఎస్ పత్తికొండ మాట్లాడుతూ సమాజం మనకి ఏమిచ్చింది అనే దానికంటే కూడా, సమాజానికి మనం ఏమి ఇచ్చాం అని ఆలోచించి అనేక అణగారిన అట్టడుగు వర్గాల వారికి నాణ్యమైన విద్యా , వైద్యం అందించడానికి నేషన్స్ బెనిఫిట్స్ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. రాందేవ్ రావ్ హాస్పిటల్లో నేషన్స్ బెనిఫిట్స్ సంస్థ ద్వారా వాక్సినేషన్ అందించడం చాలా ఆనందంగా ఉందని దీనికి మా సంస్థకు సహకరించినటువంటి రాందేవ్ హాస్పిటల్ యాజమాన్యానికి , డాక్టర్స్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మీ కమలాకర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్క విద్యార్థినికి వాక్సినేషన్ అందించాలని దానికి మరింత మంది ముందుకు రావాలని కోరారు . నేషన్స్ బెనిఫిట్స్ సంస్థ ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందని నేషన్స్ బెనిఫిట్స్ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వ్యాక్సినేషన్ ప్రోగ్రాం కోసం మా స్కూల్ ని ఎంచుకున్నందుకు రామ్ దేవ్ రావు హాస్పిటల్ యాజమాన్యానికి , నేషన్స్ బెనిఫిట్స్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాందేవరావ్ హాస్పటల్ ఎక్స్ట్రా మ్యూరల్ సర్వీసెస్ కింద రాందేవ్ రావ్ హాస్పటల్ దత్తత స్కూల్ లో ఎలిజిబిలిటీ కలిగిన విద్యార్థినిలు అందరికీ కూడా ఫ్రీ వాక్సినేషన్ ఇవ్వాలని అపర్ణ రావు తెలిపారు. ఈ కార్యక్రమం హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ ,సీఈవో డాక్టర్ యోబు ల పర్యవేక్షణలో జరిగింది. వారు మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించటానికి నేషన్స్ బెనిఫిట్స్ సంస్థ ముందుకు రావటం చాలా ఆనందించ వలసిన విషయం అని తమ హర్షన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నేషన్స్ బెనిఫిట్స్ సంస్థ నుంచి రామకృష్ణ, అభినయ రెడ్డి ,హరీష్ , జగదీష్, శివకుమార్ ,మధు ,మేరీ మార్గరిట్ , శ్రావణి, శ్రావణి రెడ్డి, సయ్యద్ రఫీ ,రాందేవ్ రా హాస్పిటల్ నుంచి నర్సింగ్ సూపరిండెంట్ మేరి దేవిడ్,అడ్మిన్ మేనేజర్లు, కల్పనా ,రమాదేవి, లలిత, శ్రావణ్ రెడ్డి ,రవీందర్, రామ్ కళ్యాణ్ ,వసంత ,శరత్, రణదీప్, సాయి, యాస్మిన్, సురేష్ రాజు, వైద్యులు డాక్టర్. లక్ష్మీ శ్రావణి, డాక్టర్. శ్రీవిద్య ,డాక్టర్. ప్రవీణ, డాక్టర్. శృతి, నర్సస్ జ్యోతి, సావిత్రి, హెప్సిబా, అమూల్య పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అపన్న హస్తంలా ఆదుకుంటుంది

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ప్రజాస్ఫూర్తి, కాప్రా : ఆపదలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అపన్న హస్తంలా ఆదుకుంటుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఏ ఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన 55 మంది లబ్ధిదారులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా రూ.20 లక్షల 72 వేల 500 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ నీ అందరూ సద్వినియోగ పరుచుకోవాలని ఆయన అన్నారు. సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని అన్నారు.చెక్కులను తొందరగా

వచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, సాయి జెన్ శేఖర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసిల్దార్

తిరుమలగిరి,ప్రజాస్ఫూర్తి : తిరుమలగిరి మండలం లోని కోట్యా తండా, రాజా నాయక్తండా కోక్యా తండా లలో ఐకెపి కేంద్రాలను ప్రారంభించిన తిరుమలగిరి తహసిల్దార్ హరి ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్య క్రమం లో ఏ ఈ ఓ వెంకట్ రెడ్డి, ఐకెపి సిబ్బంది,రైతులు,మహిళా సంఘాలు కొనుగోలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో హిందువుల సహనం నివురుగప్పిన నిప్పులాంటిది

ఘట్కేసర్ మాజీ ఎంపీపీ నేను సుదర్శన్ రెడ్డి

ఘట్కేసర్, (ప్రజా స్ఫూర్తి) : తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారినా పాలనలో హిందువుల పట్ల వివక్షత నేటికీ కొనసాగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , ఘట్కేసర్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ ఆలయంలో జాకీర్ నాయక్ ఉన్మాద ప్రసంగాలకు అమ్మవారి విగ్రహాలను ధ్వంసం చేసిన నిందితులను ఇంకా వెనకేసుకొస్తున్న అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘట్కేసర్ నారాపల్లి బిజెపి అధ్యక్షుడు జగదీష్ కోర్రెములలో నిర్వహించిన శాంతియుత ర్యాలీలో ఆయన పై విధంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులుగా గద్దెనెక్కే నేతలు పార్టీలు గుండు గుత్త గుంపు ఓట్ల కోసం దశాబ్దాలుగా ఒక మతస్థుల ఆగడాలను చూసి చూడనట్టు ఊరుకోని ఉన్న పర్యవసానంగా నేడు అదే గుంపుస్వామ్యం ఉన్మాదంగా మారి చారిత్రక నేపథ్యం విలువలు సంప్రదాయాలు కలిగిన హిందూ సమాజంపై విషపు నాగులా విషం చిమ్ముతున్నదన్నారు. ఆఖరికి ప్రజల మహిళల ధన ప్రాణ ఆస్తుల నుండి నేడు హిందూ సమాజం ఆరాధ్య దైవాలు అయినటువంటి దేవుళ్ళ పైన నీచాతి నీచంగా దాడులు జరుగుతున్నాయన్నారు. హిందూ సమాజం యొక్క సహనాన్ని పరీక్షిస్తే ఈ రోజున నివురుగప్పిన నిప్పులా ఉన్న హిందూ సమాజం రేపటి రోజున అగ్నిపర్వతం లావా బద్దలై ఊరడింపు రాజకీయాలు చేస్తున్న ఆయా పార్టీలను దహించి వేస్తుందన్నారు.

ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా ప్రజలకు చేరేలా చేయడమే ఇందిరమ్మ కమిటీల లక్ష్యం

*** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

ప్రజాస్ఫూర్తి, కాప్రా: రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమం, అభివృద్ధినే లక్ష్యంగా ప్రజా పాలన సాగుతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని చెర్లపల్లి డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు సింగి రెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు కోసం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి ,చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులకు అందుతున్నాయి అన్నారు. ఇవి

రెండూ కూడా మరింత పారదర్శకంగా ప్రజలకు చేరవేసేందుకే రాష్ట్రంలో సరికొత్తగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టుగా తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీలు కీలక పాత్రను పోషించాలని పరమేశ్వర్ రెడ్డి కోరారు. ప్రభుత్వ ఆలోచనలకు, లక్ష్యాలకు అనుగుణంగా ఈ కమిటీలు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీత రాం రెడ్డి ,ఆనంద్ రాజు గౌడ్ ,ప్రభాకర్ రెడ్డి, ప్రభు గౌడ్ లక్ష్మయ్య, గోపాల్ యాదవ్, వెంకట్ గౌడ్, ముస్తాక్, సత్యనారాయణ, వెంకటేష్, బిక్షపతి, సుజిత్ రెడ్డి, శ్రీనివాస్,క్రాంతి, హీరా లాల్ నాయక్, లింగం నాయక్ , రాజారెడ్డి సత్తెమ్మ, రామారెడ్డి, కరీం, భాష, సాకేత్ గౌడ్, బుడిగ శివ, చరణ్, ఎస్ రాజు గౌడ్, బాల నరసింహ, భాను, వంశీ, సర్పరాజ్, అభి, శ్రీను, శివ గౌడ్,సునీత, నవనీత, సంధ్య, అరుణ, వరలక్ష్మి, విజయలక్ష్మి, గిరిజ, శిరీష, శ్రీనివాస్, ముత్యాలు, ప్రసాద్, వెంకట్ రెడ్డి, తన్వీర్, సదానంద్, కుమార్, తదితరులు పాల్గొన్నారు

బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే కాకుండా గిరిజన సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాం

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ డి ఓ సి కార్యాలయంలో శనివారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రాం సహాయం రఘురాం రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన దిశ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు జనవరి మాసంలో జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ , పర్యవేక్షణ కమిటీ దిశా సమీక్ష సమావేశంలో శాసనసభ్యులు నియోజక వర్గాల వారీగా గ్రామాలలోని వివిధ సమస్యలను మహబూబాబాద్ ఖమ్మం ఎంపీల సమక్షంలో పరిష్కరించిన అంశాలను క్లుప్తంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురామిరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం మాట్లాడుతూ దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి పేద కుటుంబాలకు , ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు

అందజేస్తున్న సంక్షేమ పథకాలు చేరే విధంగా సంబంధిత శాఖల అధికారులు బాధ్యతగా పనిచేసే అమలయ్యే విధంగా చూడాలని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే కాకుండా గిరిజన సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి సారించామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏడాది కొత్త కొత్త పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు బడ్జెట్ లో ఎక్కువ మొత్తం నిధులు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఎంత కష్టపడి పని చేసిన నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని అన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలు, గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మాతా శిశు కేంద్రాలలో అన్ని రకాల వసతి సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని, జిల్లా కలెక్టర్ తో పాటు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తప్పనిసరిగా వారి పరిధిలోని అన్ని సెంటర్లను తనిఖీ చేస్తూ ఉండాలని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ముఖ్యంగా విద్య వైద్యం విద్యుత్ పబ్లిక్ హెల్త్ నేషనల్ హైవే రోడ్స్ కు సంబంధించిన శాఖలు ప్రత్యేక శ్రద్ధ చూపించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు ప్రారంభించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. వచ్చే సమావేశానికి గౌరవ శాసనసభ్యులు నియోజకవర్గం వారిగా లేవనెత్తిన వివిధ అంశాల యొక్క సమస్యలను సంబంధిత అధికారులు సమస్యలు పరిష్కరించి పూర్తిస్థాయి అందజేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటిడిఏ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్,ఎమ్మెల్యేలు తేల్లం వెంకట్రావు,పాయం వెంకటేశ్వర్లు మాలోతి రామదాస్, జారే ఆదినారాయణ,దిశ కమిటీ సభ్యులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందులో విలేకరిపై దాడి అమానుషం

*** దాడిని ఖండించిన పాత్రికేయ సంఘాలు, పాత్రికేయులు**

*** జిల్లా ఎస్పీ రోహిత్ రాజును కలిసి వినతి పత్రం అందజేత**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో గురువారం రాత్రి విలేఖరి సుదర్శన్ పై దుండగులు మారనాయుధాలతో దాడి చేయడం అమానుషమని కొత్తగూడెం పాత్రికేయ సంఘాలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాత్రికేయులు తీవ్రంగా ఖండించారు. సుదర్శన్ పై దాడిని నిరసిస్తూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పాత్రికేయ సంఘాలు శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సుదర్శన్ పై దాడి జరిగిన కొన్ని గంటల్లోనే నిందితులను అరెస్టు చేయడం అందుకు ఎస్పీ చొరవ తీసుకున్నందుకు పాత్రికేయులు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ పాత్రికేయులతో మాట్లాడారు. ఇటువంటి సంఘటనలు మునుముందు పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా పాత్రికేయులు విధి నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఎవరైనా దాడి చేసే అవకాశాలు ఉన్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని పాత్రికేయులకు సూచించారు. ఎస్పీని కలిసి వినతి పత్రం అందజేసిన వారిలో టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) 143 జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షఫీ,జిల్లా సహాయ కార్యదర్శి అచ్చి ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, టి యు డబ్ల్యూ జె (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర ఈశ్వర్, జాయింట్ సెక్రెటరీ సత్యానంద్ , టి యు జె ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోనిశెట్టి రమేష్, నాయకులు దాసరి వెంకటేశ్వర్లు (డివి),చిన్న పత్రికల ప్రధాన కార్యదర్శి అబ్జల్ పఠాన్, సీనియర్ పాత్రికేయులు మోటమర్రి రామకృష్ణ, శ్రీనివాస్, సింగరేణి ప్రతినిధి ఠాకూర్ శ్యాంసింగ్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి దాట్ల రవీందర్, సీమకుర్తి రామకృష్ణ, డేవిడ్ జాన్సన్ బాబు, శివకుమార్, స్టాఫర్ క్రాంతి కుమార్, సురేష్ , రాందాస్ నాయక్,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు వివిధ పాత్రికేయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాల మహానాడు పాదయాత్ర ను విజయవంతం చేయాలి

మాల మహానాడు మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్

తిరుమలగిరి, ప్రజాస్ఫూర్తి : ఈ నెల 25 నుంచి తెలంగాణ జిల్లాలో జరిగే మాల మహానాడు పాదయాత్ర ను విజయవంతం చేయాలని మాల మహానాడు మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్ అన్నారు. శని వారం ఆయన తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాలల మహా పాదయాత్ర కరపత్ర ఆవిష్కరించారు. అనంతరం పాదయాత్ర ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 25వ తారీకు నుండి తెలంగాణ జిల్లాలో రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ భద్రాచలంలో ప్రారంభం చేపడుతున్న మాలల మహానాడు పాదయాత్ర కు తుంగతుర్తి నియోజకవర్గ మాలలు ఉన్నటువంటి మాల సోదర, సోదరీమణులందరు ప్రతి ఒక్కరు తప్పకుండా హాజరై ఈ మహా పాదయాత్రకు సంఘీభావం తెలిపి పాదయాత్రను విజయవంతం చేయవలసిందిగా కోరారు.మాల జాతి కోసము తన జాతిని ఐక్యం చేయడం కొరకు తీసుకున్నటువంటి పాదయాత్ర నిర్ణయం సాహసొపెతమైనదని యువకుడు, ఉత్సవాంతుడు దమ్ము, ధైర్యం, ఉన్న వ్యక్తి మన వాళ్లందరూ బాసాటై నిలిచి తన అడుగు మన అడుగు బలాన్ని ఇచ్చి ఉత్సాహాన్ని మనందరం కల్పించాలని కోరారు. ప్రతి ఒక్క మాలలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాలలకు లక్ష్మణ్ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గంట సందీప్, ఉదయ్, మద్దెల ప్రభుదాస్, దాసరి ప్రకాష్, గంట యాకూబ్, గడ్డి దిలీప్, జాన్ నరసయ్య, రవి, జీవి, ప్రశాంత్, చిలుకూరి చిరంజీవి, గుడిశాల అనిల్, వి ఎంకన్న, సిహెచ్ మణికుమార్, వి శేఖర్, వై ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణను ట్రిలియన్ డాలర్లకు మార్చడమే మా లక్ష్యం

హైదరాబాద్ గచ్చిబౌలిలో ఐఎస్‌బీ లీడర్‌షిప్ సమ్మిట్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఐఎస్‌బీ ప్రాంగణంలో రేవంత్‌రెడ్డి మొక్కను నాటారు. ఐఎస్‌బీ విద్యార్థులు కొత్త

ఇండియాకు అంబాసిడర్లు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్లకు మార్చడమే తమ లక్ష్యమని... హైదరాబాద్‌ను 600 బిలియన్ డాలర్ల నగరంగా మార్చాలన్నారు. అంతర్జాతీయ నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలని తెలిపారు. హైదరాబాద్‌ను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతామని.. స్కిల్, స్పోర్ట్స్ వర్సిటీలు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

హెచ్ఎంటి బేరింగ్స్ కాలనీలో డై కెమికల్స్ దుర్వాసన భారీ నుంచి కాపాడాలి

కాప్రా, ప్రజాస్ఫూర్తి : కాప్రా డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి బేరింగ్స్ ఆఫీసర్స్ కాలనీలో నివాస గృహాల మధ్య ఏర్పాటు చేసిన డై కెమికల్స్ దుర్వాసన భారీ నుంచి కాలనీవాసులను కాపాడాలని కోరుతూ కాలనీకి చెందిన పులుగు దేవేందర్ జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. కాలనీలోని నివాస గృహాల మధ్య పెద్ద షెడ్డును ఏర్పాటు చేసుకొని క్లాత్ డైయింగ్ యూనిట్ ఏర్పాటు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ యూనిట్ ద్వారా వచ్చే పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు కలుషితం కావడంతో పాటు వాయు కాలుష్యం ద్వారా కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారని వివరించారు. ఈ దుర్వాసన భరించలేక కిటికీలు, తలుపులు మూసుకొని జీవిస్తున్నామని అన్నారు. ఈ ఉద్గారాల వల్ల వృద్ధాప్యంలో ఉన్న తమ తల్లిదండ్రులు కు ఊపిరితిత్తుల సమస్యలు ఉత్పన్న మవుతున్నాయని వివరించారు. అదే విధంగా చిన్న పిల్లలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆయన వివరించారు. కాలనీలో అనధికార వాణిజ్య కార్యకలాపాలను నిరోధించి తమకు స్వేచ్ఛాయుత జీవితాన్ని ప్రసాదించాలని ఆయన వేడుకున్నారు. ఈ విషయమై జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్లకు ఫిర్యాదు చేస్తే నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకొని పక్షంలో పెద్ద ఎత్తున కాలనీవాసులతో కలసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసిల్దార్

తిరుమలగిరి,ప్రజాస్ఫూర్తి : తిరుమలగిరి మండలం లోని కోట్యా తండా, రాజా నాయక్తండా కోక్యా తండా లలో ఐకెపి కేంద్రాలను ప్రారంభించిన తిరుమలగిరి తహసిల్దార్ హరి ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్య క్రమం లో ఏ ఈ ఓ వెంకట్ రెడ్డి, ఐకెపి సిబ్బంది,రైతులు,మహిళా సంఘాలు కొనుగోలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెట్రోల్ దాడి ఘటన.. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తాం: హోంమంత్రి అనిత

అమరావతి: కడప జిల్లా బద్వేలులో ప్రేమోన్మాది పెట్రోల్ దాడి ఘటనలో ఇంటర్ విద్యార్థిని మృతి చెందడం విషాదకరమని ఏపీ హోంమంత్రి అనిత తెలిపారు. బాలికపై దాడి అనంతర దృశ్యాలు తీవ్రంగా కలచివేశాయని పేర్కొన్నారు. పెట్రోల్ పోసి నిప్పంటించిన నిందితుడు విష్ణుప్రసాద్‌ను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు నేతృత్వంలో 4 బృందాలు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిందితుడు, అతడికి సహకరించిన వారికి కఠిన శిక్ష పడేలా చేస్తామన్నారు. బాధితురాలి కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

మంత్రి హామీతో వాగుపై వంతెన నిర్మాణం జరిగేనా..?

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది పెద్ద వాగు వంతెన నిర్మాణ పనులు. హామీలతోనే మభ్యపెడుతున్నారు కానీ పనులు మాత్రం ప్రారంభించినా దాఖాలాలు లేవు. మరోవైపు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరులో తమ కృషే ఉందంటూ పేరు కోసం పాకులాడుతున్న నాయకులు. అలవికానీ హామీలకు.. పేరుగొప్ప ఊరు దిబ్బ అనే నాయకుల ఆడంబరాల మధ్య గ్రామస్థులు నలిగిపోతున్నారు. పనుల నిమిత్తం పొలాలకు, ఈత వనాలకు వెళ్లే రైతులు, గీత కార్మికులు వర్షకాలంలో ఈ వాగు దాటలేక 20 కిలోమీటర్లు దూరం వెళ్లి రావాల్సి వస్తుంది. ఇప్పటికైనా మంత్రి కేటాయించిన నిధులతో వంతెన నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్థులు సంబంధిత నాయకులు, అధికారులను కోరుతున్నారు.

- తమ కృషి వల్లేనంటూ ఎమ్మెల్యే, జువ్వాడిల ప్రకటనలు
- వర్షకాలంలో వాగు దాటలేక గ్రామస్థుల ఇబ్బందులు
- రైతులు పొలాలకు, గీతకార్మికులు ఈత వనాలకు వెళ్లాలంటే
- 20 కిలోమీటర్లు దూరం వెళ్లాల్సిందే..

మెట్ పల్లి రూరల్: మెట్ పల్లి మండలం కొండ్రికర్ల, కోనరావుపేట గ్రామాల మధ్య పెద్ద వాగు నిర్మాణం మాత్రం ముందుకు సాగడం లేదు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు సీతక్క కోరుట్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల మధ్య బ్రిడ్జిల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ జీవో నెంబర్ 606 విడుదల చేశారు. ఇందుకు తమదంటే తమ కృషి ఉందని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు కృష్ణరావులు ఎవరికీ వారే ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు. ప్రస్తుతం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.4 కోట్ల నిధులు మంజూరు చేసినప్పటికీ గ్రామస్థుల్లో మాత్రం పనులు సాగుతాయనే విశ్వాసం లేదు. ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గత భారాసా ప్రభుత్వం హయాంలో రూ.14.30 కోట్లతో నియోజకవర్గంలోని పలు బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరైన విషయాన్ని మంత్రి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లి నిధులు మంజూరైనట్లు ప్రకటించారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జి జువ్వాడి సోదరులు ఎమ్మెల్యే ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల మంజూరుకు తమ నాయకుడు జువ్వాడి నర్సింగరావు కృషి ఉందన్నారు. అదేవిధంగా ప్రస్తుత ఎమ్మెల్యే తండ్రి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు స్వలాభాల కోసమే పని చేశారని ఆరోపించారు. కొండ్రికర్ల పెద్ద వాగు పై బ్రిడ్జి నిర్మాణం కొరకు బాండ్ పేపర్ రాసి ఇచ్చి మాట తప్పరనే విషయాన్ని గుర్తు చేశారు. మాజీ ఎంపీపీ మారుసాయి రెడ్డి ని ఎంపీటీసీగా గెలిపిస్తే బ్రిడ్జి నిర్మాణం చేపడతానని బాండ్ పేపర్ రాసి ఇచ్చి ఐదేళ్లు కాలక్షేపం చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు తమ వల్లే జరిగిందని చెప్పుకోవడం హేయమైన చర్యగా కాంగ్రెస్ శ్రేణులు ఖండించాయి.

త్వరితగతిన పనులు చేపట్టాలి

ప్రజా ప్రతినిధులు మారినప్పటికీ తమ సమస్యకు పరిష్కారం చూపిన నాయకులు లేరని మెట్ పల్లి మండలం కొండ్రికర్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొండ్రికర్ల, కోనరావుపేట గ్రామాల మధ్య పెద్ద వాగు మధ్య బ్రిడ్జి లేకపోవడంతో రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వాగు అవతలి వైపు పంట పొలాలు, గీత కార్మికుల వనం ఉండడంతో వర్ష కాలంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రైతులు, గీత కార్మికులు రోజువారీగా తమ పనుల నిమిత్తం వెళ్లేందుకు 20 కిలోమీటర్లు దూరమవుతుందని పేర్కొన్నారు. దీంతో దశాబ్దాలుగా ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. ఈ రెండు గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మిస్తే వేములవాడ, కోరుట్ల వెళ్లేందుకు మార్గం ఏర్పడి దూరం తగ్గుతుందని అంటున్నారు. ప్రస్తుత మంత్రి సీతక్క హామీ మేరకు అధికారులు స్పందించి తక్షణమే పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కొండ్రికర్ల పెద్ద వాగుగత ఎమ్మెల్యే రాసి ఇచ్చిన బాండ్ పేపర్ కు గతంలో పిండ ప్రధానం చేసిన గ్రామస్థులుమంత్రి విడుదల చేసిన ఆర్డర్ కాపీ

లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో భక్తుల రద్దీ



ధర్మపురి టౌన్: భరణి నక్షత్రం సందర్భంగా పట్టణంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు, హారతి మంత్రపుష్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ సూపరింటెండెంట్ కిరణ్ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ , పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, అర్చకులు నేరెళ్ల వంశీకృష్ణ , వొద్దిపర్తి కళ్యాణ్ అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, సంపత్ కుమార్, రాజగోపాల్, అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు

- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం



ధర్మపురి రూరల్:

ధర్మపురి మండలం, తీగలదర్మరం గ్రామంలోని విద్యుత్ దీపాలు మధ్యాహ్నం 12 గంటలు దాటిన కూడా వెలుగుతున్నాయి. 24 గంటలు విద్యుత్ దీపాలు వెలగడంలో విద్యుత్ అధికారుల నిర్లక్యం ప్రస్పుటంగా కన్పిస్తొందన్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు పట్టించుకుని రాత్రి వేళలోనే వెలిగేలా చర్యలు తీసుకోవాలని శనివారం ఒక ప్రకటనలో కోరారు.

టీఆర్ నగర్ మాజీ సర్పంచ్ మృతి

జగిత్యాల రూరల్: కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ జగిత్యాల మండలం, తారక రామా నగర్ అర్బన్ కాలనీకి చెందిన మాజీ సర్పంచ్ కొండ శ్రీనివాస్ (50) శనివారం మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్ ను హైదరాబాద్ కు తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. శ్రీనివాస్ సర్పంచ్ పదవి కాలం అనంతరం ఆయన భార్య శారద రెండు పర్యాయాలు టీఆర్ నగర్ కు సర్పంచ్ గా పని చేశారు. జగిత్యాల పట్టణం ద్వారకా నగర్ కు చెందిన కొండ శ్రీనివాస్ ఏబీవీపీలో చురుకైన విద్యార్థి గా పనిచేశారు. ఆయన ఆకస్మిక మరణ వార్త తెలుసుకున్న పూర్వ ఎబీవీపీ విద్యార్థులు, సన్నిహితులు, పెద్ద ఎత్తున టీఆర్ నగర్ కు తరలివచ్చి ఆయన పార్థివ దేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి

ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్

నర్సంపేట: పెండింగ్ లో ఉన్న రూ.7,500కోట్ల స్కాలర్షిప్ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో విద్యార్థులు భిక్షాటన చేస్తూ శనివారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడేళ్ల నుంచి ప్రభుత్వాలు ఎలాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుండా కాలయాపన చేసి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం దగ్గర నిధులు లేకుంటే మేము భిక్షాటన చేసి నిధులు సమకూర్చుతామని అన్నారు. నిధులు ఇవ్వకపోవడంతో ప్రైవేట్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు పై చదువుల కోసం సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందుకు గురిచేస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేయాలని కోరారు. లేదంటే ఉద్యమాలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాకం రాకేష్, ఎస్ ఎఫ్ డీ జిల్లా కన్వీనర్ తిప్పారపు గణేష్, కార్యకర్తలు అఖిల్, శ్రీనివాస్, చరణ్, సిద్ధు విద్యార్థులు పాల్గొన్నారు.

పదోన్నతి విధుల నిబద్ధతకు చిహ్నం

- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్

(రామగుండం) పెద్దపల్లి: పదోన్నతి విధుల నిబద్ధతకు చిహ్నమని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఆరుగురికి ఏఎస్ఐగా పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ శనివారం వారిని అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.... పోలీస్ శాఖలో పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ఏఆర్ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్ లు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలి
- పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపు

నర్సంపేట: రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. రైతు భరోసా కింద ఎకరాకు రెండు పంటలకు 15,000 ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఆరుసార్లు ప్రకటన చేసి, దసరాకు కూడా రైతు భరోసా ఇస్తామని చెప్పి ఇవ్వలేదని పేర్కొన్నారు. నేడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఖరీఫ్ కు రైతు భరోసా ఇవ్వలేమని చెప్పడం తెలంగాణ రైతులను మోసం చేయడమేనని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 14 సార్లు రైతులకు రైతుబంధు డబ్బులను ఖాతాలో జమ చేశారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పంట కాలం ప్రారంభంలోనే రైతులకు పెట్టుబడి సహాయం కింద ప్రతి ఏడాది రైతుబంధుతో కేసీఆర్ రైతులను ఆదుకున్నారని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వడం లేదు, రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయలేదన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో, అబద్దాల హామీలతో రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, గెలిచిన ప్రజాప్రతినిధులను రైతులు నిలదీయాలన్నారు. రైతు భరోసాతో రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వపై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రైతులకు, నియోజకవర్గ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ముస్లింల భారీ ర్యాలీ విజయవంతం

జుక్కల్: మహ్మద్ ప్రవక్త పై యతి నర్సింగానంద్ వ్యాఖ్యలకు నిరసనగా కామారెడ్డి జిల్లా, జుక్కల్ నియోజకవర్గం, బిచ్కుంద మండలం కేంద్రంలో ముస్లింలు శనివారం ఉదయం శాంతియుతంగా భారీ ర్యాలీ నిర్వహించారు. మస్జిదే ఆబేదీన్ నుండి ర్యాలీ ప్రారంభించి ఎమ్మార్వో కార్యాలయంలో అనంతరం పోలీసు స్టేషన్ లో నర్సింగానంద్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ అన్ని మతాల వారు సమానంగా మన దేశంలో జీవిస్తూ లౌకిక దేశంలో అన్నదమ్ములా కలిసి ఉంటున్నామని, ఏ మతాన్ని కించ పరిచే విధంగా మాట్లాడటం సరికాదన్నారు. ముస్లిం మనోభావాలను దెబ్బ తీసే విధంగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యతి నర్సింగానంద్ వ్యాఖ్యలపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు స్పందించాలన్నారు. అతనిపై వెంటనే కేసులు నమోదు చేసి, ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ చేయకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి, గ్రామాల నుంచి తరలివచ్చిన ముస్లీం యువకులు నిరసన ర్యాలీలో పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణతో ఉపాధి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఆదునాతన సాంకేతి కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన
- ఐటిఐ భవనం రిన్నోవేషన్ పనులకు ప్రతిపాదనలు అందించాలి
- పెద్దపల్లి ఐటిఐ కేంద్రాన్ని టీ వర్క్స్ సీఈఓ తో కలిసి పరిశీలించిన కలెక్టర్

పెద్దపల్లి: జిల్లాలోని నిరుద్యోగ యువత యువకులకు నైపుణ్య శిక్షణతో ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తుందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ తో కలిసి పెద్దపల్లి ఐటిఐ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకు ముందు సమీకృత కలెక్టరేట్ లో ఏటీసీ కేంద్రాలకు టీ వర్క్స్ అందించే సహకారం, ఏటీసీ కోర్సుల ద్వారా మార్కెట్ లో యువతకు అందే ఉపాధి అవకాశాల వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ అందించారు. పెద్దపల్లి ఐటీఐ పరిశీలనలో ఏటీసీ కేంద్రాల్లో ఎన్ని సీట్లు ఇప్పటివరకు భర్తీ చేశారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం మొదటి దశలోనే 2 ఏటీసీ కేంద్రాలను మంజూరు చేసిందని, ఇందులో ఆరు కోర్సులకు పదో తరగతి ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 30 లోపు అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏటీసీ కోర్సుల ద్వారా యువతకు అందే నైపుణ్యంతో మార్కెట్లో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఏటీసీ కేంద్రాల్లో వివిధ కోర్సులకు సంబంధించి వచ్చిన సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఐటిఐ రెగ్యులర్ కోర్సుల విద్యార్థుల హాజరు వివరాలను ఆయన ఆరా తీశారు. ఐటిఐ భవనం రిన్నోవేషన్ పనులకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తరగతి గదులలో లీకేజీలు ఉంటే వెంటనే వాటి నివారణకు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఐటిఐ. ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, అధికారులు ఉన్నారు.

మడమ నొప్పి వేధిస్తోందా.. ఇలా చేస్తే సరి

మడమ నొప్పితో బాధపడే వారు చిన్న చిన్న వ్యాయామాలతో వాటి నుంచి రిలీఫ్ పొందొచ్చు. కొందరిలో మడమ నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. పాదం కింద పెట్టగానే భరించలేనంత నొప్పితో పాటు అడుగు తీసి అడుగు వేయటమే కష్టంగా ఉంటుంది. రెండు మూడు గంటల పాటు ఇదే పరిస్థితి ఉండొచ్చు. కొందరికైతే రోజంతా మడమ నొప్పే ఉంటుంది. ప్లాంటార్ ఫేషియైటిస్ సమస్య ఇలాగే వేధిస్తుంది. పరుగెత్తేవారు, రోజులో ఎక్కువసేపు నిలబడే పనులు చేసేవారిలో ఇది ఎక్కువగా కనిపిస్తుంటుంది. దీనికి మూలం పాదం అడుగున ఎముకలకు అతుక్కొని ఉండే బిగుతైన పొర 'ప్లాంటార్ ఫేషియా'వాపు. ఈ పొర పాదం వెనక, ముందు వేళ్ల ఎముకలకు అతుక్కొని ఉంటుంది. కానీ పాదం మధ్యలో ఎక్కడా అతుక్కోదు. ఊబకాయం, కదలకుండా ఉండటం, అతి వాడకం, చదును పాదాలు, పల్చటి చెప్పల వాడకం వంటి రకరకాల కారణాలతో అక్కడక్కడా చిరుగుతూ, మళ్లీ అతుక్కుంటూ వస్తుంటుంది. క్రమంగా దృఢంగా ఉండాల్సిన తంత్రులు క్షీణిస్తాయి. దీంతో పాదం వెనక ఎముక దగ్గర అతుక్కునే చోట వాపు తలెత్తి, నొప్పి మొదలవుతుంటుంది. దీని బారినపడ్డవారు మందులు వాడుతున్నా కొన్ని వ్యాయామాలు చేయటం మంచిది. ఇవి పిక్క, పాదం కండరాలు సాగేలా, బలోపేతమయ్యేలా చేసి.. నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

బంతితో రుద్దటం

కుర్చీలో కూర్చొని లేదా నిల్చొని పాదం కింద చిన్న బంతిని పెట్టుకోవాలి. నెమ్మదిగా పాదాన్ని ముందుకు వెనక్కు 10 సార్లు కదిలించాలి. కాసేపు ఆగి మళ్లీ చేయాలి. దీంతో పాదానికి మంచి మర్దన లభిస్తుంది. బంతికి బదులు గుండ్రటి బాటిల్‌నూ వాడుకోవచ్చు. చల్లటి నీటిని నింపిన బాటిలైతే ఇంకా మంచిది. పాదం నొప్పి పుట్టనప్పుడే దీన్ని చేయాలి. బంతిని లేదా బాటిల్‌ను తగినంత ఒత్తిడితో అదమాలి. కానీ నొప్పి పుట్టేలా నొక్కకూడదు.



మడమ దించటం

వేళ్లు, పాదం మధ్య భాగం మెట్టు మీద ఆనించి.. మడమలు గాల్లో తేలుతూ ఉండేలా నిల్చోవాలి. నెమ్మదిగా మడమలను మెట్టు అంచు కిందికి వచ్చేలా కిందికి దించాలి. ఈ సమయంలో పిక్క కండరాలు సాగుతున్న భావన కలుగుతుంది. తర్వాత నెమ్మదిగా మడమలను పైకి లేపాలి. ఇలా పది సార్లు చేసి, విశ్రాంతి తీసుకోవాలి. మరోసారి ఇలాగే చేయాలి. దీన్ని చాలా నెమ్మదిగా, కదలికలను నియంత్రణలో ఉంచుకొని చేయాలి. తూలకుండా చూసుకోవాలి. మెట్ల పక్కన రెయిలింగ్‌ను పట్టుకోవాలి.

మడమ తిప్పటం

నేల మీద కూర్చొని, కాళ్లు స్ట్రెయిట్గా చాపాలి. ఎడమ కాలును కుడి కాలు మీద మోపాలి. కుడికాలుకు రబ్బరు బ్యాండును కట్టి, దాన్ని ఎడమ పాదం వెనక నుంచి తేవాలి. రబ్బరు బ్యాండును చేత్తో గట్టిగా పట్టుకోవాలి. కుడి పాదాన్ని నెమ్మదిగా ముందు వైపునకు చాచాలి. ఈ సమయంలో పాదం వెలుపలి వైపునకు సాగేలా చూసుకోవాలి. కాసేపు అలాగే ఉండి, యథాస్థితికి రావాలి. దీని పది సార్లు చొప్పున రెండు పర్యాయాలు చేయాలి.పాదం మరీ ఎక్కువగా నొప్పి పుట్టకుండా చూసుకోవాలి.

కాలి వేళ్లతో తువ్వాలు చుట్టటం

కుర్చీలో తిన్నగా కూర్చోవాలి. నేల మీద తువ్వాలు పరచి, దాని మీద ఒక పాదాన్ని పెట్టాలి. కాలి వేళ్లతో తువ్వాలును పట్టుకొని, కుర్చీ వైపు మడవటానికి ప్రయత్నించాలి. దీన్ని 10 సార్ల చొప్పున రెండు పర్యాయాలు చేయాలి. పాదం మొత్తం నేలకు ఆనించి ఉంచాలి. కేవలం వేళ్లతోనే ఈ వ్యాయామం చేయాలి.

పాదం పొర సాగదీత

కుర్చీలో కూర్చొని, ఒక కాలును మోకాలు మీదికి తీసుకురావాలి. ఒక చేత్తో మడమను, మరో చేత్తో వేళ్లను పట్టుకోవాలి. నెమ్మదిగా వేళ్లను వెనక్కి లాగాలి. ఈ సమయంలో పాదం అడుగు భాగం సాగుతున్న భావన కలుగుతుంది. వేళ్లను 20 సెకన్ల పాటు అలాగే పట్టుకొని, విశ్రాంతి తీసుకోవాలి. దీన్ని మూడు సార్లు చేయాలి. నెమ్మదిగా వేళ్లను సాగదీయాలి. ఎక్కువగా నొప్పి పుట్టకుండా చూసుకోవాలి.

పిక్క సాగదీత

చేతులకు అందేంత దూరంలో గోడకు ఎదురుగా తిన్నగా నిల్చోవాలి. గోడ మీద చేతులను ఆనించాలి. రెండు పాదాలు నేల మీద సమతలంగా ఉండాలి. ఒక కాలును ముందుకు తెచ్చి, చేతులతో గోడను నొక్కుతూ ముందుకు వంగాలి. ఈ సమయం లో పిక్క భాగం సాగుతున్న భావన కలుగుతుంది. 20 సెకన్ల పాటు అలాగే ఉండి, యథాస్థితికి రావాలి. రెండో కాలుతోనూ ఇలాగే చేయాలి. ముందుకు వంగినప్పుడు వెనక కాలు, నడుం స్ట్రెయిట్‌గా ఉండాలి. మడమ నేల మీది నుంచి పైకి లేవకూడదు.

రోజుకో బత్తాయి.. ఆరోగ్యానికి మేలోయి

బత్తాయిలు.. ఇవి రెగ్యులర్‌గా తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచివి. ఇందులో ఎక్కువగా విటమిన్ సి ఉంటుంది. దీని వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. శరీరంలోని ఫ్రీ రాడికల్స్ తగ్గిపోతాయి. వీటితో పాటు మరిన్ని లాభాలు కూడా ఉన్నాయి. వాటన్నింటి గురించి తెలుసుకుందాం.

జీర్ణక్రియ..

బత్తాయిల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యల్ని దూరం చేస్తుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల ఎక్కువగా మనం జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి. బత్తాయిల్లో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. దీంతో చాలా వరకూ క్యాన్సర్ కణాలకు వ్యతిరేకంగా పోరాడతాయి. దీంతో హ్యాపీగా వీటిని తీసుకోవచ్చు. అదే విధంగా, ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ అలర్జీలను కూడా తగ్గిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల చాలా వరకూ అలర్జీలు తగ్గిపోతాయి.

షుగర్ ఉన్నవారికి..

షుగర్ ఉన్నవారు బత్తాయి జ్యూస్ తాగడం చాలా ముఖ్యం. ఇందులో తక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. కాబట్టి, వీటిని తీసుకోవడం వల్ల చాలా వరకూ ఉపయోగం ఉంటుంది.

బరువు..

బరువు తగ్గాలనుకునేవారు కేలరీలను తక్కువగా తీసుకోవాలి. పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. ఆ రెండు కూడా ఈ బత్తాయిల వల్ల సాధ్యం. బత్తాయిల్లో కేలరీలు తక్కువగానూ, పీచుపదార్థాలు ఎక్కువగానూ ఉంటాయి. దీని వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గి బరువు కూడా అదుపులో ఉంటుంది.

గుండెకు ఆరోగ్యం..

బత్తాయిలు తినడం వల్ల గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దీనికోసం ఇందులోని విటమిన్ సి, ఫైబర్ హెల్ప్ చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తినాలి. దంత సమస్యలు.. బత్తాయిల్లో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తింటే ఆ పీచు పదార్థం కారణంగా దంత సమస్యలు దూరమవుతాయి. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తీసుకోండి.

ఇన్వర్టర్ వాడుతున్నారా.. జాగ్రత్తలు తప్పనిసరి

సమ్మర్ వచ్చేసింది. ఈ సీజన్‌లో విద్యుత్ వాడకం ఎక్కువగా ఉంటుంది. అలాగే కరెంట్ కోతలు కూడా ఉంటాయి. అందుకే చాలామంది ఇన్వర్టర్‌ను తెచ్చుకుంటారు. కరెంట్ లేనప్పుడు దీనిని వాడుతారు. అయితే, ఇంట్లో ఇన్వర్టర్‌ని ఉపయోగిస్తున్నప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

- ఇన్వర్టర్ వైరింగ్‌ని చెక్ చేయాలి. వైరింగ్‌లో ఏదైనా లోపం ఏర్పడితే ఇన్వర్టర్ త్వరగా పాడవుతుంది. అందుకే వైరింగ్‌ను తరచుగా చెక్ చేస్తూ ఉండాలి. వదులుగా ఉన్న కనెక్షన్లను గట్టిగా బిగించాలి. అవసరమైతే దెబ్బతిన్న వైర్లను మార్చుకోవాలి.
- ఇన్వర్టర్‌ను సర్వీసింగ్ చేయాలి .వేసవిలో దానిపై ఎక్కువ లోడ్ పడుతుంది. తరచుగా సర్వీసింగ్ చేయడం వల్ల ఎటువంటి సమస్యలు ఉండవు. సర్వీసింగ్‌లో ఇన్వర్టర్‌ను శుభ్రపరచడం, ఆయిల్ మార్చడం, ఇతర అవసరమైన పనులు చేస్తూ ఉండాలి. ఇన్వర్టర్‌ను వెంటిలేషన్ ఉన్న పొడి ప్రదేశంలో పెట్టాలి. సూర్యకాంతి పడని చోట పెట్టాలి. గాలి సులభంగా అందేవిధంగా ఉండాలి. చుట్టూ తగినంత స్థలం ఉండాలి. ఇన్వర్టర్‌ను ఎప్పుడూ ఓవర్ లోడ్ చేయవద్దు. అవసరమైన మేరకే వాడాలి. ఇన్వర్టర్‌ను స్విచాఫ్ చేస్తున్నప్పుడు దీంతో నడిచే అన్ని ఎలక్ట్రానిక్స్‌ను ఆఫ్ చేయాలి. ఇన్వర్టర్ దగ్గర మండే పదార్థాలను ఉంచొద్దు.

ఇన్వర్టర్ బ్యాటరీని చెక్ చేస్తూ ఉండాలి ఇన్వర్టర్‌లో బ్యాటరీ అత్యంత ముఖ్యమైన భాగం. వేసవిలో బ్యాటరీ త్వరగా పాడైపోయే అవకాశాలు ఉంటాయి. బ్యాటరీలో ఉండే నీటిని తరచుగా చెక్ చేస్తూ ఉండాలి. అవసరమైతే నీటిని మార్చుతూ ఉండాలి. బ్యాటరీ టెర్మినల్స్ శుభ్రం చేస్తూ ఉండాలి. బ్యాటరీ ఛార్జింగ్ సామర్థ్యాన్ని పరిశీలిస్తూ ఉండాలి.

ఎన్టీఆర్ కొత్త మూవీ యుద్ధభూమి

ఇటీవల విడుదలైన దేవర మూవీ.. బ్లాక్ బస్టర్ హిట్ కాకపోయినా తారక్ పరువు కాపాడింది. భారీ కలెక్షన్లు రాబట్టింది. దేవర 2 కు సంబంధించిన ఏర్పాట్లు చకచక జరిగిపోతున్నాయి. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ బాలీవుడ్ లోనూ ఓ మూవీలో కనిపించబోతున్న విషయం తెలిసిందే. నెగిటివ్ షేడ్స్ లో ఆయన అలరించబోతున్నాడు. అదే వార్ 2. ఈ సినిమాలో హృతిక్ రోషన్ హీరోగా నటిస్తుండగా.. ఎన్టీఆర్ నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నాడు అంటున్నారు. ఆ విషయం పక్కన పెడితే వార్ 2 టైటిల్ తోనే హిందీలో విడుదల అవ్వబోతున్న ఈ సినిమాను తెలుగు లో మాత్రం యుద్ధ భూమి అనే టైటిల్ తో రిలీజ్ చేయబోతున్నారట. వార్ 2 అనే టైటిల్ ను కంటిన్యూ చేస్తూ యుద్ధ భూమి అనే పదంను ట్యాగ్ గా పెట్టే అవకాశాలు ఉన్నాయి.

హీరో నాని విభిన్న కథాంశాలతో ముందుకు సాగుతున్నారు. పాత్రల చిత్రీకరణ, కథల ఎంపికలో వైవిధ్యం చూపిస్తున్నారు. ఇటీవల విడుదలైన దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం కమర్షియల్ సక్సెస్ గా నిలిచాయి. నానికూడా మంచి పేరు తీసుకొచ్చాయి. నాని మూవీస్ అంటేనే మినిమం గ్యారెంటీ సినిమాలగా మారిపోయింది. ఇదిలా ఉంటే నాని తాజాగా శ్రీకాంత్ ఓదెలతో మరో మూవీ తీయబోతున్నాడు. ఇక ఈ సినిమా దసరా సినిమాను మించే స్థాయిలో ఉంటుందని కథ కథనాల్లో ఉహించని ట్విస్ట్‌లు ఉంటాయని సమాచారం. ఈ మూవీకి సంబంధించి తాజాగా ఓ అప్ డేట్ చక్కర్లు కొడుతోంది. 'నాయుడి గారి తాలుకా' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్టు సమాచారం.

రెండు భాగాలుగా.. మహేశ్, రాజమౌళి మూవీ

ఇటీవల వస్తున్న పాన్ ఇండియా సినిమాలు రెండు భాగాలుగా రావడం ట్రెండ్ అయిపోయింది. ముఖ్యంగా తెలుగు సినిమాలు.. కల్కి రెండు భాగాలుగా రాబోతున్నది. దేవర కూడా సేమ్. ఇక సలార్ కూడా మరో భాగం రెడీ అవుతోంది. పుష్ప కూడా అంతే. ఇప్పుడు ఇదే కోవలో రాజమౌళి, మహేశ్ బాబు మూవీ కూడా ఉండబోతున్నది. మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీ పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం చిత్రం బృందం దృష్టి అంతా ఎస్ఎస్ఎంబీ 29 కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులపైనే ఉంది. అయితే ఈ సినిమా రెండు భాగాలుగా రాబోతున్నట్టు తెలుస్తోంది. ఈ మూవీకి సంబంధించిన అప్ డేట్ కోసం ఫ్యాన్స్ కండ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే అడ్వెంచర్ కథకావడం, భారీ బడ్జెట్ కేటాయించడం, అలాగే స్టార్ నటీనటులు భాగస్వాములు కావడంతో ఈ దిశగా ఆలోచిస్తున్నారట.

అక్కినేని కంపౌండ్ నుంచి పూరీకి కాల్?

పాపం పూరి జగన్నాథ్.. ఎంతో క్రియేటివ్ డైరెక్టర్. తెలుగు సినీ పరిశ్రమలో తాను చేసిన అద్భుతాలు అన్నీ ఇన్నీ కావు. ఎందరో యువ దర్శకులకు పూరీ ఆదర్శం. అతడు హీరోయిజం తీర్చిదిద్దే తీరు.. డైలాగ్స్ రాసే విధానం చూసి అంతా ఫిదా అయిపోతుంటారు. అటువంటి దర్శకుడికి ఇప్పుడు పెద్దగా హిట్స్ పడటం లేదు. దీంతో ప్రస్తుతం పూరీ చాలా అంటే చాలా క్రిటికల్ పొజిషన్ లో ఉన్నారు. ఇటువంటి సమయంలో పూరికి ఓ అద్భుతమైన అవకాశం వచ్చినట్టు సమాచారం. గతంలో వీరి కాంబినేషన్ లో తెరకెక్కిన శివమణి, సూపర్ వంటి మూవీస్ సక్సెస్ అయ్యాయి. దీంతో మరోసారి అక్కినేని ఫ్యామిలీతో పూరి జతకట్టబోతున్నట్టు తెలుస్తోంది. అయితే నాగార్జున తో మూవీ ఉంటుందా? లేక చైతుతోనా? అఖిల్ తోనా ? అన్న విషయం మీద క్లారిటీ లేదు. అఖిల్ కూడా కెరీర్ బిగినింగ్ నుంచి సరైన హిట్ పడలేదు. మరి అఖిల్ కు పూరీ ఏమైనా బ్రేక్ ఇస్తాడా? అన్నది వేచి చూడాలి.

ఆ నటితో అభిషేక్ డేటింగ్.. అందుకే ఐష్, అభిషేక్ మధ్య గొడవలు..!

అభిషేక్ బచ్చన్.. ఐశ్వర్యా రాయ్ మధ్య ఇటీవల విబేధాలు వచ్చినట్టు మీడియా కోడై కూస్తున్న విషయం తెలిసిందే. వాళ్లిద్దరూ ఎంత సర్దిచెప్పుకుంటున్నా ఈ వివాదం సద్దుమణగడం లేదు. వీళ్లిద్దరి విడాకులు తీసుకున్నట్టు కూడా కొన్ని పత్రికలు రాసుకొచ్చాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ ఇద్దరి మధ్య విబేధాలకు అభిషేక్ ఓ నటితో ప్రేమాయణం కొనసాగించడమే కారణమని తెలుస్తోంది.

అభిషేక్ బచ్చన్.. కొంతకాలంగా హీరోయిన్ నిమ్రత్ కౌర్ తో డేటింగ్ లో ఉన్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి ఎఫైర్ గురించి తెలిసి.. అభిషేక్ ను ఐశ్వర్య ప్రశ్నించిందని తెలుస్తోంది. ఈ గొడవ చిలికి చిలికి గాలివానగా మారి.. చివరకు విడాకుల వరకు వచ్చిందని బీ టౌన్ మాట్లాడుకుంటుంది. ఇక నిమ్రత్ గురించి చెప్పాలంటే.. అభిషేక్ నటించిన దాస్విని సినిమాలో నటించారు. అప్పటి నుంచే వీరి మధ్య పరిచయం ఏర్పడిందని.. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారిందని టాక్ నడుస్తోంది. ఇక ఈ విషయం ఐశ్వర్యకు కూడా తెలిందట. అందుకే ఆమె అభిషేక్ తో కాస్త అంటిముట్టనట్టుగా ఉంటున్నట్టు సమాచారం.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.